విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు ; 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్
చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 150 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | గురువారం 27 జూన్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 157 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 27 THURSDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

# మహారాజా రంజిత్ సింగ్ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయనున్న పాకిస్తాన్



కర్తార్‌పూర్ సాహిబ్‌లో మహారాజా రంజిత్ సింగ్ పునరుద్ధరణ చేసిన విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు పాకిస్తాన్ పంజాబ్ ప్రభుత్వం మంగళవారం తెలిపింది. అంతకుముందు ఇదే చోట రంజిత్ సింగ్ తొమ్మిది అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహం ఉండగా, తీవ్రవాద ఇస్లామిక్ రాజకీయ పార్టీ అయిన తెహ్రీక్-ఎ-లబ్బైక్ పాకిస్తాన్ కార్యకర్తలు ధ్వంసం చేశారు. దాంతో తిరిగి ఆ విగ్రహాన్ని పునరుద్ధరణ చేశారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక, భారత సిక్కుల సమక్షంలో విగ్రహాన్ని ప్రతిష్టించబోతున్నామని పంజాబ్ మొదటి సిక్కు మంత్రి, పాకిస్తాన్ సిక్కు గురుద్వారా పర్బంధక్ కమిటీ అధ్యక్షుడు (పర్ధాన్) సర్దార్ రమేష్ సింగ్ అరోరా చెప్పారు. ఇకపై భారతీయ సిక్కులు కూడా ఇక్కడికి వచ్చి సందర్శించవచ్చు. ఈ సారి విగ్రహానికి ఏం కాకుండా చూడటానికి మరింత భద్రత కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కర్తార్‌పూర్ సాహిబ్‌ను గురుద్వారా దర్బార్ సాహిబ్ అని కూడా పిలుస్తారు. ఇది లాహోర్‌కు ఈశాన్యంగా 150 కి.మీ దూరంలో భారత సరిహద్దుకు దగ్గరగా ఉంది. మహారాజా రంజిత్ సింగ్ సిక్కు సామ్రాజ్య స్థాపకుడు. 19వ శతాబ్దం ప్రారంభంలో లాహోర్‌లో తన ప్రధాన కార్యాలయంతో వాయువ్య భారత ఉపఖండాన్ని పాలించారు. మహారాజా రంజిత్ సింగ్ వర్ధంతికి సంబంధించి ఉత్సవాల్లో పాల్గొనడానికి గత వారం భారతదేశం నుండి కర్తార్‌పూర్‌కు వెళ్లిన 455 మంది సిక్కులు కూడా బుధవారం విగ్రహావిష్కరణలో పాల్గొంటారు.

# గాజాపై ఇజ్రాయెల్ దాడి..



ఇజ్రాయెల్ కాల్పుల విరమణ చేయాలని ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నప్పటికి హమాస్ అంతమే లక్ష్యంగా తన దాడులు కొనసాగిస్తుంది. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంపై మూడు వేర్వేరు వైమానిక దాడులు చేయగా 24 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. ఉదయం దక్షిణాన ఉన్న రఫా పట్టణంలోకి ఇజ్రాయెల్ దళాలు చొరబడి ఇళ్లను పేల్చి వేసినట్లు అక్కడి అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు నగరంలోని రెండు పాఠశాలలను తాకాయి, దీంతో అక్కడ 14 మంది మరణించారు. అలాగే, గాజా స్ట్రిప్‌లోని ఎనిమిది చారిత్రాత్మక శరణార్థుల శిబిరాల్లో ఒకటైన అల్-షాతీ శిబిరంలోని ఒక ఇంటిపై దాడి చేయగా, మరో 10 మంది మరణించారు. అయితే ఈ ఇల్లు ఖతార్‌లో ఉన్న హమాస్ రాజకీయ చీఫ్ ఇస్మాయిల్ హనియే కుటుంబానికి చెందినది. దాడిలో అతని సోదరితో పాటు ఇతర బంధువులు కూడా చనిపోయారు. సివిల్ డిఫెన్స్ సిబ్బంది మృతదేహాలను గాజా సిటీలోని అల్-అహ్లీ ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద అనేక మృతదేహాలు ఇంకా ఉన్నాయి. అయితే వాటిని వెలికితీసేందుకు అవసరమైన పరికరాలు మా వద్ద లేవని ఆ ప్రాంత పౌర రక్షణ ప్రతినిధి మహమూద్ బసల్ తెలిపారు. హమాస్ దౌత్యానికి నాయకత్వం వహిస్తున్న హనీయే, అక్టోబరు 7 నుండి ఇజ్రాయెల్ చేస్తున్న వైమానిక దాడుల్లో అతని ముగ్గురు కుమారులతో సహా అతని బంధువులలో చాలా మందిని కోల్పోయారు. అంతర్జాతీయ చట్టాలు, మానవ నిబంధనలు, విలువలను ధిక్కరిస్తూ అమాయక పౌరులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ భయంకరమైన హత్యాకాండలకు పాల్పడుతుందని మహమూద్ బసల్ అన్నారు.

# పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్

## - పిన్నెల్లి పిటిషన్లను తోసిపుచ్చిన హైకోర్టు

## - రంగంలోకి దిగిన పోలీసులు



అమరావతి : ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈవీఎం పగలగొట్టిన మాచర్ల వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్ అయ్యారు. ఇంతకాలం ముందస్తు బెయిల్‌పై ఆయన మరింత కాలం పొడగించాలంటూ దాఖలు చేసిన పిటిషన్లను ఏపీ హైకోర్టు తోసిపుచ్చడంతో పోలీసులు రంగంలోకి దిగారు. హెూటల్‌లో అరెస్ట్ చేసిన ఎస్పీ కార్యాలయానికి తీసుకెళ్తున్నారు. కాగా ఏపీ అసెంబ్లీ పోలింగ్ మరుసటి రోజు చోటు చేసుకున్న

4

# ఈ ఐదేండ్లు తిన్నదంతా వసూలు చేస్తాం

## - డీసీసీబిలో జరిగిన అక్రమాల నిగ్గు తేల్చుతాం

## - రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లపై గుంతలు కనిపిస్తున్నాయి

## - మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాల లెక్కలు తేల్చి వారు తిన్నదంతా వసూలు చేస్తామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంత్రిగా బుధవారం బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో సహకార వ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేస్తామని వెల్లడించారు. సహకార సంఘాలు, డీసీసీబీలో జరిగిన అక్రమాల నిగ్గు తేల్చుతామని అన్నారు. కొత్త సంస్కరణలు తెచ్చి

4

# 28న టీడీపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు బాధ్యతలు



అమరావతి: ఈనెల 28న తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు యాదవ్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

4

# పవన్ కాదు తుఫాన్..లోక్ సభలో మార్మోగిన జనసేన అధినేత పేరు




ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్‌పై ఆ పార్టీ మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి పొగడ్తలతో ముంచేశారు. లోక్ సభ ఎంపీగా ప్రమాణం చేసిన తర్వాత ఈ రోజు జరిగిన సభలో ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ.. తొలుత స్పీకర్‌గా ఎన్నికైన ఓం బిర్లాకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడిచిన ఎన్నికల్లో జనసేనాని పవన్ కల్యాణ్ చేసి పోరాటం, పోటీ చేసిన ప్రతి స్థానంలో ఏ విధంగా గెలిచారు అన్న అంశాలను ఒక్కొక్కటిగా ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం, ప్రజల ఆకాంక్షలు, ఆశయాలు నెరవేర్చడానికి ఎన్డీయే కూటామి ఏర్పాటుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీసుకున్న నిర్ణయాలు, ఆయన చేసిన త్యాగం గురించి సభలో ప్రస్తావించారు.

**పవన్ నిజంగానే తుఫాన్ ఎందుకంటే..**

దేశంలో ఎన్డీయే కూటమి గెలుపొందిన తర్వాత తొలిసారి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మోదీ పవన్‌ను ఆకాశానికి ఎత్తేశారు. పవన్ అంటే కేవలం పవన్ కాదని.. పవన్ అంటే ఆంధీ(తుపాన్) అని ప్రశంశించారు. ఇక ప్రధాని మోదీ మాట్లాడిన వ్యాఖ్యలను ప్రస్తావించిన ఎంపీ బాలశౌరి.. పవన్ నిజంగానే ఏపీ రాజకీయాల్లో తుఫాన్ సృష్టించారని, ప్రత్యర్థులను మట్టికరిపించారని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. భారతదేశంలో మరే పార్టీ సాధించని ఘన విజయం తన పార్టీ జనసేన సాధించిందని ఎంపీ పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజలు ఉన్న మన దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత.. ఎన్నికల్లో పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 ఎంపీ స్థానాల్లో గెలిచి 100 శాతం స్ట్రెయిక్ రేట్ సాధించిన పార్టీ జనసేన మాత్రమే అని.. ఇలాంటి ఘనత సాధించడం దేశ చరిత్రలోనే ప్రధమం అని ఎంపీ బాలశౌరి స్పష్టం చేశారు. ఇక ఎంపీ బాలశౌరి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురించి లోక్‌సభలో మాట్లాడిన వీడియో చెక్కర్లుకొడుతోంది. పవన్ అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో ఈ వీడియోను విపరీతంగా వైరల్ చేస్తున్నారు. లోక్‌సభలో ఓ పార్టీ అధ్యక్షుడి గురించి ఇంత గొప్పగా చెప్పిన ఎంపీని తాము ఎప్పుడూ చూడలేదని కామెంట్లు పెడుతుండటం విశేషం.

# డయేరియా వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 26 : డయేరియా వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ ఆదేశించారు. డయేరియా నిర్మూలనపై మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రజలలో అవగాహన కల్పించడంతోనే డయేరియా వ్యాప్తిని నిర్మూలించగలమని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదేళ్లలోపు చిన్నారులు డయేరియా సోకి ప్రతి ఏటా 5. 8 శాతం మృతి చెందుతున్నారని వివరించారు. గతేడాది జిల్లాలో 175 కేసులు నమోదయ్యాయన్నారు. ముఖ్యంగా చిన్నారులలో డయేరియా మరణాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని ఆదేశించారు. జిల్లాలో 1.16 లక్షల మంది చిన్నారులు ఉన్నారని, ఇంటింటికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. జూలై 1 నుంచి ఆగస్టు నెల చివరి వరకు డయేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. జూలై 15 నుంచి ఆగస్టు 16వ తేదీ వరకు అన్ని గ్రామాలలో ఆరోగ్య సమితి సమావేశాలు జరపాలన్నారు. శివారు కాలనీలలో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తాగునీరు కలుషితం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ శ్రీధర్ అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సరఫరా చేసే తాగునీరు ఎప్పటికప్పుడు పరీక్షించాలన్నారు. తాగునీటి చెరువులు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి ట్యాంకులు శుభ్రం చేసుకోవాలన్నారు. ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. వర్షాకాలం సమీపించినందున చెరువులలో నీరు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో నీటి శుద్ధి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీశాఖల అధికారులు నిర్లిప్తంగా ఉండరాదని హెచ్చరించారు. అనుబంధశాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. డయేరియా సోకితే ప్రజలకు కలిగే నష్టంపై అవగాహన కల్పించాలని, అవగాహన కల్పించడంతోనే వ్యాధి వ్యాప్తిని పూర్తిగా నిర్మూలించగలమని ఆయన పలు సూచనలు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ రవికుమార్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ విద్యాసాగర్, మహిళ, శిశు సంక్షేమశాఖ పిడి ఉమా, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## మహిళోద్ధారకుడు సాహు మహరాజ్

భారతదేశ చరిత్రలో దళిత, బహుజనులను విముక్తి చేయడానికి సైద్ధాంతికంగా, పాలనాపరంగా మహాత్మ జ్యోతిబాపూలే, ఛత్రపతి శివాజీల వారసుడిగా కృషి చేసిన మహనీయుడు ఛత్రపతి సాహుమహారాజ్. 1874 జూన్ 26న జన్మించిన యశ్వంతరావు ఘాట్గేనే ఆ తర్వాత కాలంలో సాహు మహారాజ్‌గా ప్రసిద్ధి చెందాడు. ఘాట్గేలు మహారాష్ట్రలో వెనుకబడిన తరగతుల (ఓబీసీ)కి చెంది, వ్యవసాయం చేసుకొని జీవించే "కున్బీ" కాపు కులం. ఛత్రపతి శివాజీ స్థాపించిన మరాఠ సామ్రాజ్యంలోని కొల్హాపూర్ రాజ్యంలో వారసులు లేకుంటే శివాజీ నాలుగవ భార్య రాణి ఆనందబాయి తన బంధువుల అబ్బాయిని దత్తపుత్రుడిగా స్వీకరిస్తుంది. ఆ అబ్బాయే యశ్వంత్‌రావు ఘాట్గే. ఆ అబ్బాయికే ముద్దుగా 'సాహు' అని పేరు పెట్టుకున్నది.

తను సింహాసనం అధిష్టించే నాటికి తన రాజ్యంలో అన్ని రంగాల్లో బ్రాహ్మణులు నిండిపోవడం చూసిన సాహు బ్రాహ్మణేతరులని ఉన్నత ఉద్యోగాల్లోకి తెస్తే తప్ప వారి సామాజిక హోదాలో, జీవితాల్లో మార్పు రాదని భావించి వారికి స్కూల్స్, హాస్టల్స్ ప్రారంభించి విద్యని ఉద్యమంగా నడిపాడు. కొల్హాపూర్ పట్టణంలో అన్ని కులాల వారికి హాస్టల్స్ నిర్మించిందు. ప్రతి గ్రామంలో కనీసం ఒక ప్రాథమిక పాఠశాల నేర్పరచి అందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యనందించాడు. పాఠశాలలకు స్వంత భవనాలు ఏర్పడే వరకు గ్రామాల్లోని ఆలయాలను, చావడీలను పాఠశాలలుగా వాడాలనీ, గ్రామంలో ఏ కులస్తులు మెజారిటీగా ఉన్నారో ఆ కులపు వ్యక్తినే ఉపాధ్యాయుడిగా నియమించాడు. వ్యవసాయం ఇతర వత్తులు చేసే వయోజనుల కోసం రాత్రి పాఠశాలలు ఏర్పరచాడు. గ్రామ పరిపాలన రంగంలో వంశపారంపర్యంగా వచ్చే ముఖ్యులైన పటేల్ (పాటిల్), పట్వారీ (కులకర్ణి) వ్యవస్థని 1918లో రద్దు చేశారు. ఉపాధ్యాయులుగా కూడా వారసత్వంగా పని చేయడాన్ని రద్దు చేశారు. 1919, సెప్టెంబర్ 6న అంటరానితనం పాటించడం నేరమని ప్రకటించారు. 1920 మే 3న వెట్టిచాకిరి వ్యవస్థని రద్దు చేస్తూ చట్టం చేశారు. 1920 ఏప్రిల్ 15న నాసిక్‌లో అంబేద్కర్ ఆయన మిత్రులు అంటరాని వారి కోసం ఒక హాస్టల్ కట్టాలనుకుంటే ఆ కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరై ఐదు వేల రూపాయలు ఇచ్చారు. 1920లో అంబేద్కర్ ఇంగ్లాండ్ వెళ్లి చదువుకునేందుకు ఆర్థిక సహాయం చేశాడు. అంబేద్కర్ విదేశాల్లో ఉన్నంత కాలం 'మూక్ నాయక్' పత్రిక నిర్వహణకి సాహు మహారాజ్ ఆర్థిక సహాయం చేశారు. పితృస్వామ్య, కుల, మత వ్యవస్థల వల్ల స్త్రీల మీద జరుగుతున్న అమానుషాలని గ్రహించిన సాహు మొదట తన భార్య లక్ష్మీబాయికి యూరోపియన్ టీచర్ల ద్వారా ఆధునిక విద్యను చెప్పించారు. సంగీతంలో, చిత్రలేఖనంలో, ఎంబ్రాయిడరీలో శిక్షణ ఇప్పించారు. కొల్హాపూర్ సంస్థానంలో బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారు. ఉన్నత విద్యలోకి బాలికలను ప్రోత్సహించేందుకు ఉపకారవేతనాలు, ప్రోత్సాహక బహుమతులు ఏర్పాటు చేశారు. కొల్హాపూర్ రాజారాం కాలేజీలో బాలికలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు. వెనుకబడిన ఆడపిల్లలకు ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పించారు. 1919 జూన్‌లో బాల్య వివాహాల రద్దు చట్టం వచ్చింది.

1919 జూలై 12న కులాంతర, వర్ణాంతర వివాహాలను చట్టబద్ధం చేస్తూ చట్టం తెచ్చిన 'కొల్హాపూర్ స్పెషల్ మ్యారేజీ యాక్ట్ - 1918' ప్రకారం ఎందరో యువతీ యువకులు తమకు నచ్చిన భాగస్వామ్యులను ఎన్నుకున్నారు. విడాకులు మంజూరు చేయడంలో స్త్రీల నిర్ణయానికే ప్రాధాన్యతనిస్తూ 1919 ఆగస్టు 2న ప్రకటించిన విడాకుల చట్టం, స్పెషల్ మ్యారేజీ యాక్ట్ అప్పట్లో దేశంలో సంచలనం సష్టించాయి. 1920 జనవరి 17న జోగిని, దేవదాసీ వ్యస్థను రద్దు చేశారు. ప్రభుత్వం తరపున దేవదాసీల పునరావాసానికి చర్యలు తీసుకున్నారు. 1918లో తన రాజ్యంలో వడ్డీ వ్యాపారాన్ని పూర్తిగా నిషేధిస్తూ సహకార సంఘాలని ఏర్పాటు చేశారు. అలాగే తన కొల్హాపూర్ సంస్థానంలోని మున్సిపాలిటీకి ఒక మాదిగ యువకున్ని మేయర్‌గా చేసిన ఘనత ఆయనకే దక్కింది. మహారాజుగా అనేక సంస్కరణలు తీసుకొచ్చిన రిజర్వేషన్ల పితామహుడు సాహు మహారాజ్ 1922 మే 6న మరణించారు..

## రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 26 : రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నందు వ్యవసాయ శాక అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాక అధికారులు తాము ఎదురుకుంటున్న సమస్యలు మరియు సిబ్బంది కొరత గురించి నరెంద్రవర్మ కు వివరించారు. అందుబాటులో ఉన్న విత్తనాలు, సాగు చేస్తున్న భూమి వివరాలను గురించి వారు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా నరెంద్రవర్మ మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. దేశానికే వెన్నెముక లాంటి రైతులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సిబ్బంది కొరతను సత్వరనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అదే విధంగా అందుబాటులో ఉన్న విత్తనాలను పంటల సమయానికి రైతులకు సబ్సిడీ ధరలకు అందించాలని సూచించారు. పండించిన పంటను రైతుల నుండి గిట్టుబాటు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు ప్రతి ఒక్కరు తమ పరిధులను మించి రైతులకు సహాయం చేయాలని సూచించారు. ఈ సంవత్సరం కూడా కౌలు రైతులు, కౌలు రైతు కార్డులు తీసుకోవాలని తెలియజేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేఇంటిగ్రేటెడ్ మార్కెట్ ల్యాబ్ ను సందర్శించి, రైతులు తీసుకువచ్చిన శాంపిల్స్ ను త్వరితగతిన పరీక్షించి ఫలితాలను వెంటనే రైతులకు తెలియజేయాలని పేర్కొన్నారు. త్వరలో కూరగాయల మార్కెట్ దగ్గర ఉన్న రైతు బజార్ ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు సలగల రాజశేకర్ బాబు, మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ బాబు, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఏవోలు :సుమంత్, సత్యానంద్, మార్కెటింగ్ ఏఎంసీ సెక్రెటరీ, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన సహాయకులు, మార్కెటింగ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మాల మహానాడు




రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జూన్ 26 : వాల్మీకిపురం అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చింతపర్తి శివయ్య ఆధ్వర్యములో మీడియా సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధికార ప్రతినిధి వీరభద్రయ్య విచ్చేసారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషన్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వము అంబేద్కర్ విదేశీ విద్య అనే పేరును తొలగించి దానికి జగన్ విదేశీ విద్య గా పేరు మార్చడం శోచనీయమని అన్నారు. కొత్తగా ఏర్పడిన తెలుగు దేశం ప్రభుత్వం విదేశీ విద్యకు అంబేద్కర్ పేరును పునరుద్ధరణ చేసి జీ.ఓ ఇవ్వడం పై ఆనందంగా ఉందన్నారు. అలాగే గతంలో ఎస్సీ, ఎస్టీ లకు చెందిన 27 పథకాలను అమలు చేయాలని అలాగే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను 100 శాతం ఖర్చు చెయ్యాలని బడుగు బలహీనవర్గాలకు రుణాలు మంజూరు చేసి ఎస్సీ, ఎస్టీ లకు జీవితాలు బాగు పడేలాగే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో మండల ఉపాధ్యక్షులు పూజారి నాగేంద్ర నాయకులు సూర్యనారాయణ, కిరణ్ కుమార్, ప్రకాష్, రాజన్న, రమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 1నుండి ఇంటి వద్దకే సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ

### - నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, శాసన సభ సభ్యులు.



రాయల్ జర్నలిజం (కలికిరి) జూన్ 26 : జులై 1వ తేదీ నుండి సామాజిక భద్రత పెన్షన్ అర్హులైన వారి ఇంటివద్దకే పంపిణీ కార్యక్రమం చేపడతామని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన అసెంబ్లీలో శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తమ స్వగ్రామం నగిరిపల్లె కు రావడంతో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు నల్లారి అభిమానులు ఘన స్వాగతం పలికారు. పీలేరు నియోజకవర్గ ప్రజలు,కార్యకర్తలు, పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వం కొలువు దీరడంతో వృద్ధులు, వితంతువులకు "ఎన్టీఆర్ భరోసా" పేరుతో ఏప్రిల్, మే, జూన్, మూడు నెలలకు మూడువేలు, జులై నెల నాలుగు వేలు మొత్తం ?7,000 రూపాయలతో పాటు నూతన పాస్ బుక్ కూడా అందజేస్తామని, గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బంది ద్వారా అందజేయడం జరుగుతుందని సూచించారు. ఆగస్టు 1 నుండి యధావిధిగా నాలుగు వేలు పెన్షన్ వస్తుందని అన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలుకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేస్తామని అన్నారు.

## 50% సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలు



రాయల్ జర్నలిజం (కారంచేడు) జూన్ 26 : కారంచేడు రైతులకు అవసరమైన పచ్చి రొట్టె ఎరువులు 50% సబ్సిడీపై ఇచ్చేందుకు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి సుధీర్ బాబు తెలిపారు. పచ్చి రొట్టె ఎరువులు వాడకం వల్ల భూమి సారవంతం అవుతుందని, తద్వారా నాణ్యమైన పంట దిగుబడులు పొందేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. మండలంలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఎస్సై సురేష్




రాయల్ జర్నలిజం (కారంచేడు) జూన్ 26 : బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు కారంచేడు చిన్నవంతెన సెంటర్లో బుధవారం డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కారంచేడు మండల ఎస్సై సురేష్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మండల పరిధిలో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ అమ్మినా, తీసుకున్నా అలాంటి వారిని గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## ప్రతి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వండి



రాయల్ జర్నలిజం ( జే పంగులూరు) జూన్ 26 : మండలంలోని కౌలు రైతులందరికీ గుర్తించి ప్రతి ఒక్కరికి కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇవ్వాలని తహసీల్దా రు జి ఎస్ కృష్ణ ప్రసాద్ కోరారు స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడాడు వీఆర్వోలు గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించాలని చెప్పారు వారికి వెంటనే గుర్తింపు కార్డులు అందజేయాలని సూచించండి వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులు దరఖాస్తు చేసుకోవాలని కునేవాళ్లు దరఖాస్తు తో కౌలు దారులు ఆధార్ కార్డు పాస్ ఫోటో పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీని ఆయా సచివాలయాల్లో విఆర్ఓకు కానీ గ్రామ వ్యవసాయ సహాయుడు కానీ అందజేయాలన్నారు. వాటిని పరిశీలించి కౌలు గుర్తింపు కార్డు జారీ చేస్తారని తెలిపారు ఈ కార్డు 11 నెలలు మాత్రమే గడువు ఉంటుందని అన్నారు కవులు వ్యవసాయం చేసే ప్రతి రైతు సిసి ఆర్ సికార్డు తీసుకోవాలని అన్నాడు ఈ కార్యక్రమంలో విఆర్వోలు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## చేతుల పరిశుభ్రతతో డయేరియా నియంత్రణ సాధ్యం.

### - డాక్టర్ జులేఖ బేగం.



రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జూన్ 26 : చేతుల పరిశుభ్రతతో డయేరియా నియంత్రణ సాద్యమని చింతపర్తి పి.హెచ్.సి.వైద్యులు డాక్టర్ జులేఖ బేగం అన్నారు. బుధవారం చింతపర్తి గ్రామం లోని మెయిన్ అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు అతిసార వ్యాధి (డయేరియా) నియంత్రణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జులేఖ మాట్లాడుతూ ఇటీవల వాతావరణం లో మార్పుల వల్ల వర్షాలు పడటం మరియు మామిడి పళ్లు సీజన్ కావడం పరిసరాల పరిశుభ్రంగా లేకపోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వంటి కారణాల వల్ల క్రమంగా అతిసార కేసులు పెరుగుచున్నాయని తెలిపారు. కావున ప్రజలు నీటిని కాచి చల్లార్చి త్రాగడం, వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించడం, క్లోరినేషన్ చేసిన నీటిని త్రాగడం, మరుగుదొడ్లు ఉపయోగించడం, ఆహార పదార్థాలు పై మూతలు ఉంచడం, చద్ది ఆహారం తినకూడదు అని తెలిపారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ చేతుల శుభ్రత లోని 6 దశలను చేసి చూపించారు, మరియు ఓ.ఆర్.ఎస్ ద్రావణాన్ని ఎలా తయారు చేసుకోవాలి అవి ఎక్కడ లభిస్తాయి అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ ఇందిరా, ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, భానుభి, ఏ.ఎన్.ఎమ్. హృదయేశ్వరి ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మత్తు మాదక ద్రవ్యాలకు వ్యతిరేక దినోత్సవం




రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లె ) జూన్ 26 : జూన్ 26 అంతర్జాతీయ మత్తు మాదక ద్రవ్యాలకు వ్యతిరేక దినోత్సవం అని వారు పేర్కొనడం జరిగింది. లక్కిరెడ్డిపల్లెలోని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ వారు ఉన్నత ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో హై స్కూల్ దగ్గర నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ఫ్లెక్సీలు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఇందులో ఎస్.ఇ.పి అధికారి జి .చంద్రశేఖర్, మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు. అంతేకాదు విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జబీబుల్లా మరియు ఎస్. ఈ .పి సిబ్బంది, మరియు బాలికల, బాలుర ఇరువురి పాఠశాల నుంచి ప్రధానోపాధ్యాయులు వారు మరియు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమం



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూన్ 26 : రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నాడు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ కొకైన్,హెరాయిన్,గుట్కా ,పొగాకు ,ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలు సేవించడం వలన అనారోగ్యానికి గురై బరువు తగ్గడం, ఆందోళనకు గురికావడం, ఏకాగ్రత కోల్పోవడం, ఆకలి మందగించడం, వంటి దుష్ప్రభావాలకు గురి అవుతారని వివరించారు. మత్తు పదార్థాలకు బానిసైన వారి కేంద్ర నాడీ మండల వ్యవస్థ అదుపుతప్పి అనారోగ్యానికి గురై ఆర్థికంగా, మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురై క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు బలవుతారని వివరించారు. కావున యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. మత్తుపదార్థాల వినియోగం వలన రోడ్డు ప్రమాదాలు, క్షణికావేశంలో తీసుకునే ప్రమాదకర నిర్ణయాలు వంటి వాటి వలన యువత భవిష్యత్ ప్రమాదకరంగా మారుతుందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల మత్తుతో జీవితం చిత్తు అవుతుందని డ్రగ్స్ సేవించడం వలన నేరాలకు పాల్పడడం, స్నేహితులు, బాంధవ్యాలను మరిచి కుంగిపోయి ఆత్మహత్యలకు దారితీస్తుందని వివరించారు. మత్తుపదార్థాల వినియోగ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మరియు వీటి వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలలోనికి తీసుకెళ్లి వారిలో చైతన్యం తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ వివిధ విభాగాధిపతులు, ఎన్ ఎస్ ఎస్ అధికారి కరుణాకర్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# డీఎస్సీ వయోపరిమితి 48 ఏళ్లకు పొడిగించాలి

## పిడియస్ యు అంకన్న, నిరుద్యోగ యువజన సంఘం ఫకీరయ్య



రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లి ) జూన్ 26 : తెలుగు దేశం ప్రభుత్వం డీఎస్సీ 2024కు వయోపరిమితి 48 ఏళ్లకు పొడిగించాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, నిరుద్యోగ యువజన సంఘం రాష్ట్ర నాయకుడు ఫకీరయ్య ఒక ప్రకటనలో కోరారు.మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంజులై1నప్రకటించబోయే డీఎస్సీ 2024 నోటిఫికేషన్‌లో జనరల్ (ఓసీ) అభ్యర్థుల వయోపరిమితి నడలింపును 48 సంవత్సరాలకు పొడిగించాలని కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు, డీఎస్సీ నోటిఫికేషన్ దస్త్రంపై లోకేశ్ సంతకం పెట్టడాన్ని వారు స్వాగతించారు. అదే సమయంలో ఆరేళ్ల నుంచి రాష్ట్రంలో డీఎస్సీ లేనందున, అప్పటి నుంచి నిరుద్యోగులు ఎదురు చూసి వయోపరిమితి మించిపోయిందని, దాదాపు లక్ష మందికి పైగా డీఎస్సీకి దరఖాస్తు చేసే అవకాశాన్ని కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యా శాఖలో టీచర్ పోస్టులు ఖాళీ 35 వేలకు పైగా పెరిగాయి దీనితో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోని చివరి దశలో డీఎస్సీ 2024కు జనరల్(ఓసీ) అభ్యర్థుల వయోపరిమితిని 44 ఏళ్లుగా నిర్ధారించి దరఖాస్తులను స్వీకరించారని, ఎన్నికల కోడ్‌తో దాని భర్తీ ప్రక్రియ నిలిచిపోయిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో 2018 తర్వాత ఇతవరకూ కొత్తగా డీఎస్సీ నోటిఫికేషన్ రాలేదని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని డీఎస్సీకి జనరల్ అభ్యర్థుల వయోపరిమితిని 44 ఏళ్ల నుంచి 48 ఏళ్లకు పెంచాలని కోరారు. ఆ పెంపు కారణంగా ఎస్సీ,ఎస్టీ తదితర రిజర్వేషన్ అభ్యర్థులకు ఐదేళ్లు అదనంగా వస్తుందని తెలిపారు. డీఎస్సీలో ఖాళీగా 35వేలకుపైగా ఉన్న పోస్టులను ఈ నోటిఫికేషన్‌తో కలిపి భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే జులై 1న టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లను జారీజేసి, వాటి ప్రక్రియను మూడు నెలల్లో వేగవంతంగా ముగించేలా చూడాలన్నారు. ముందుగా నెల రోజుల్లో టెట్‌ను, ఆ తర్వాత రెండు నెలల్లో డీఎస్సీ భర్తీ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. డీఎస్సీ 2024 భర్తీ ప్రక్రియకు ఈ ఏడాది డిసెంబరు చివరి వరకు డెడ్‌లైన్‌గా విధించడం వల్ల అభ్యర్థులు నిరుత్సాహానికి గురవుతున్నారని తెలిపారు. ఆర్నెల్లపాటు గడువు ఉండటం వల్ల మార్కెట్‌లోని కోచింగ్ సెంటర్ల నిర్వాహకుల డిమాండ్ పెరుగుతుందన్నారు. ఈ సమయ కాలాన్ని ఆసరాగా తీసుకుని నిరుద్యోగ అభ్యర్థుల నుంచి, టెట్, డీఎస్సీ కోచింగ్‌ల పేరిట భారీగా ఫీజుల దోపిడీకి పాల్పడే అవకాశముందని సూచించారు. ఇప్పటికే ఒక్కో సబ్జెక్టుకు రూ.20వేలకుపైగా ఫీజులను నిర్ధారించి, బ్యాచ్‌లతో శిక్షణ ముగించేలా ప్రయత్నాలు ప్రారంభించారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని నిరుద్యోగులకు భ్రుత్వం తరపున ఉచితంగా డీఎస్సీ కోచింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, డీఎస్సీ దరఖాస్తు చేసిన అభ్యర్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు,నిరుద్యోగ యువజన సంఘం లక్కిరెడ్డిపల్లె మండల నాయకులు రాజశేఖర్, ఫణి కుమార్, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 26 : అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు సిబ్బంది, విద్యార్థులు, యువతతో కలిసి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కలిగే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. ముఖ్యమైన కూడళ్ళలో మానవహారంగా ఏర్పడి విద్యార్థుల చేత డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని, డ్రగ్స్ ను దరి చేరనీయమని, ఎవరైనా డ్రగ్స్ వాడుతుంటే ఊరుకోమని, డ్రగ్స్ లేని సమాజాన్ని స్థాపిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు, విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలను దృష్టిలో ఉంచుకొని వాటికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలు సేవిస్తూ వాటి నుండి బయట పడాలి అని భావించే వారు పోలీస్ శాఖను సంప్రదిస్తే వారికి డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్ ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, ఎవరైన మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న, రవాణా చేస్తున్న, వినియోగిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ 14500కు కాల్ చేసి సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించడంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఎవరైన మాదకద్రవ్యాలను వినియోగించిన, విక్రయించిన, రవాణా చేసిన, నిలువ ఉంచిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# అతిసార పై అవగాహన కల్పించండి

## డి.పి.ఎమ్.ఓ. డాక్టర్ రియాజ్ బేగ్



రాయల్ జర్నలిజం (సంబేపల్లి) జూన్ 26 : అతిసార పై విస్తృతంగా అవగాహన కల్పించండి అని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (డి.పి.ఎమ్.ఓ.) డాక్టర్ రియాజ్ బేగ్ అన్నారు. బుధవారం మండలం లోని దేవపట్ల పి.హెచ్.సి. పరిధిలోని సోమవరం పంచాయతీ పరిధిలోని దేవలంపేట గ్రామమును డి.ఎన్.ఎమ్.ఓ. డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తో కలసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం లో మార్పులు వచ్చినందున వర్షాలు పడుట, మామిడి పళ్లు సీసన్ కావడం మరియు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం వల్ల నీళ్ల విరోచనాలు ప్రబలడం జరుగుచున్నది అన్నారు. వర్షాభావ పరిస్థితులు వల్ల కొత్త నీళ్లు వల్ల కలుషితమవుతున్నాయని అన్నారు. కావున నీటిని కాచి వడపోసుకుని త్రాగాలని, మల విసర్జన కు మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలని, చేతుల శుభ్రత పాటించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, త్రాగు నీటి వనరులు కలుషితం చేయరాదని తెలిపారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో, ఆరోగ్య కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మల్లికార్జున, పర్యవేక్షకులు మహబూబ్ బాషా, ఎమ్.ఎల్.హెచ్.పి, ఏ.ఎన్.ఎమ్ లు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులకు సమ్మె హామీలు వెంటనే అమలు చేయాలి

## ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్




రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూన్ 26 : మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వ ఇచ్చిన హామీలను నూతన ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(సీఐటీయూ)అన్నమయ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బివి రమణ,పీవీ రమణ తెలిపారు.బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో 16 రోజుల సమ్మెకు అప్పటి వైసీపీ ప్రభుత్వం దిగొచ్చి సమ్మెకాలం వేతనంతో పాటు డ్రైవర్లకు రూ.24,500 వేతనం ఇవ్వాలని జిఓలు ఉన్నప్పటికి అన్నమయ్య జిల్లాలోనిరాయచోటి మున్సిపాలిటీలో మాత్రం వైసీపీ పాలకవర్గం అమలుకచేయకుండా మోకాలడ్డుతో%శీ%దన్నారు .అప్కాస్ లలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు.ఎన్నికలలో రెండు,మూడు రోజుల పాటు పని చేసిన వర్కర్లకి స్టైఫండ్ ఇచ్చారని,రాజంపేట,రాయచోటి మున్సిపాలిటీలలో కూడా వెంటనే ఇవ్వాలన్నారు.అలాగే ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్,సెమిస్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని,క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం రూ.18,500 అమలు చేయాలన్నారు.కార్మికులకు నాణ్యమైన పనిముట్లతో పాటు మాస్కులు,కొబ్బరినూనె,చెప్పులు గ్లౌజ్ లు ఇవ్వడంతో పాటు 3 ఖాతాలుగా ఉన్న పియఫ్ ఖాతాలు సరిచేసి ఒక ఖాతాగా మార్చాలని మున్సిపల్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కోశాధికారిసిరాంబాబు,పివిజయకుమార్ లు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పారిశుధ్య మెరుగుకు ప్రత్యేక ప్రణాళిక

## పట్టణ పరిశుభ్రత లో ప్రజలు,వ్యాపారులు సహకరించాలి

## కమీషనర్ వాసుబాబు



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూన్ 26 : పట్టణ పరిశుభ్రత లో పట్టణ వ్యాపారులు,ప్రజలు సహకరించి స్వచ్ఛ రాయచోటి గా తీర్చిదిద్దే విధంగా కలసి రావాలని కమీషనర్ కోరారు. తెల్లవారు జాము నుండి కొత్తపల్లి ప్రాంతం 4,5,6,7%ఊ%8 వార్డుల్లో కమీషనర్ పర్యటించి శానిటేషన్ పనులు పరిశీలించారు.పట్టణంలోని స్లమ్ ఏరియాలలో పారిశుధ్య మెరుగుకు ప్రణాళిక సిద్ధం చేసుకొని సచివాలయ సిబ్బంది,స్వచ్ఛంద సంస్థల సహకారం తో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి,రోడ్లపై,మురుగు కాలువలు ఖాళీ ప్రాంతాల్లో చెత్త వేయకుండా అవగాహన కల్పించి మార్పు వచ్చేలా ప్రయత్నం చేస్తునట్లు తెలిపారు.ఈ పర్యటన లో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున,శానిటరీ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# పాడు పనులు చేసి శ్రీరంగ నీతులా ??
## చమర్తి జగన్ మోహన్ రాజు



రాయల్ జర్నలిజం (రాజంపేట ) జూన్ 26 : నాడు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే అనుమతులు లేవంటూ ప్రజావేదికను కూల్చివేశారని ఈ సందర్భంగా తన క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనుమతులు లేని కట్టడాలను కూల్చివేస్తామని ప్రకటించి అక్రమ కట్టడాల పేరిట ప్రతిపక్ష నేతలకీ చెందిన కట్టడాలు కూల్చివేశారని ఈ సందర్భంగా తెలియజేశారు.అదేవిధంగా కానీ ఎటువంటి అనుమతులు తీసుకోకుండా వైకాపా కార్యాలయాల భవనాల నిర్మాణాలు చేపట్టారని,మరి ఆనాడు చెప్పిన మాటలు నిబంధనలు మీ వైకాపా భవనాలకు వర్తించవా ..? మరి మీరు చెప్పినట్టు ఈ అక్రమ కట్టడాలను కూల్చివేయాలి కదా అని జగన్ మోహన్ రాజు ప్రశ్నించారు.స్థానిక సంస్థల అధికారులు అనుమతులు లేని భవనాలకు నోటీసులు జారీ చేస్తుంటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంపై ఎందుకు గగ్గోలు పెడుతున్నారో వైకాపా నాయకులు సమాధానం చెప్పాలన్నారు. మచిలీపట్నం,కర్నూలులో ఆన్లైన్లో దరఖాస్తులు చేసిన వాటికి ఎలాంటి అనుమతులు రాలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.సాధారణంగా భవన నిర్మాణాలు చేపట్టే ముందు స్థానిక సంస్థల అనుమతులు తీసుకుంటారని కానీ ఇక్కడ వైకాపా ఆ నిబంధన పాటించలేదని చామర్తి జగన్ మోహన్ రాజు విమర్శించారు.ఈకార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,శవనవారి పల్లె సర్పంచ్ కోటయ్య నాయుడు,సీనియర్ నాయకులు జీవి సుబ్బరాజు, తెలుగుయువత పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి ఆత్మీయసమావేశం



రాయల్ జర్నలిజం (రాజంపేట) జూన్ 26: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం . బుధవారం నందలూరు షాదిఖానాలో రాజంపేట ఎన్డీయే కూటమి ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సమావేశానికి రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం మరియు జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు గారి తమ్ముడు రాజంపేట "జనసేన పార్టీ" నాయకులు యల్లటూరు శివరామరాజు గార్లు మరియు యెద్దల సుబ్బరాయుడు,మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, యెద్దల విజయసాగర్, జంగంశెట్టి సుబ్బయ్య , అమీర్, మున్వర్ భాష, విఠలాచారి, హేమలత, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సుగవాసి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో వచ్చే ఐదేళ్లలో ప్రతి కార్యకర్తకు అన్ని విధాల ఆదుకుంటానని వాళ్ళ కష్టనష్టాలలో పాలు పంచుకుంటానని, ప్రతి గ్రామాన్ని పర్యటించి పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన వారికి భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల్లో పదవులు ఇవ్వడంతోపాటు, ఆర్థికంగా వారికి తోడు నీడగా జనసేన ,బిజెపి తెలుగుదేశం నాయకులందరం ఉంటామని అన్నారు.

# పుష్ప పల్లకిపై పురవీధులలో విహరించిన శ్రీనివాసుడు
## ఘనంగా ధోపోత్సవం కార్యక్రమం ఆలయం వద్ద పౌరాణిక నాటక ప్రదర్శన




రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూన్ 26 : రామసముద్రం మండలం మినికి గ్రామంలో జరుగుతున్నటువంటి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అంగరంగ వైభవంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా పుష్ప పల్లకిపై గ్రామంలో పురవీధులలో విహరించారు. స్వామివారికి మహిళలు ఇంటింటా కర్పూర హారతులతో మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ధోపోత్సవం కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి అభిషేకాలు తోమాల సేవ, ఉంజల సేవ నిర్వహించారు ఆలయం గ్రామంలో విద్యుత్ దీపాలంకరణతో గ్రామ మొత్తం కళకళలాడుతుంది. ఆలయం వద్ద రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలలో పౌరాణిక నాటకాన్ని గ్రామస్తులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజల సమస్యలపై దృష్టి పెట్టండి
## తంబల్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డి.జయచంద్రా రెడ్డి




రాయల్ జర్నలిజం ( కురబలకోట ) జూన్ 26 : అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని తంబల్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసిరిపల్లె జయచంద్రా రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం కురబలకోట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏన్.డి.ఏ ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాల్లో మొట్టమొదటి సరిగా ఐదు పథకాలపై సంతకం చేసారని అన్నారు.రానున్న జులై నెలలో 7 వేలు రూపాయలు వృద్ధులకు, వికలాంగులకు,పెన్షన్లు పంపిణీ చేయాలని సచివాలయ అధికారులను కోరారు. పెన్షన్ లు 28 కేటగిరీల లో వివిధ వర్గాలకి పెన్షన్ పెంచడం జరిగింది. మూడు వేల రూపాయల నుంచి 4000 పెంచడం జరిగిందని అన్నారు.దాదాపుగా 65.3 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు పెంచడానికి నాలుగు సంవత్సరాలు పట్టిందని ఎద్దేవా చేశారు.నేడు పెంచడానికి కేవలం పది రోజులు మాత్రమే సమయం తీసుకున్నాం అని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం చేరాలని ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో ఉన్నటువంటి మా నాయకులను సంప్రదించి అర్హులైన ప్రతి ఒక్కరికి పంపిణీ చేయాల్సిందిగా సచివాలయ ఉద్యోగులకు సూచించారు. అర్హత వుండి పెన్షన్ రాని వారిని గుర్తించి వారికి పెన్షన్ అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హరి నారాయణ,తహాశీల్దార్ ఈశ్వరమ్మ,ఎం. ఈ. ఓ. ద్వారకనాథ్,అగ్రికల్చర్ అధికారి రాధ,ఇంజనీర్ లు మదన మోహన్ రెడ్డి,ఏ.పి.ఓ వెంకటేష్,ఏ.వి.యం. నీరజ,హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వర్ రావు అన్ని శాఖల అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు జంగా రాఘవరెడ్డి, కామకోటి ప్రసాద్ రావు,వెంకట్ రెడ్డి ,డి.ఆర్ వెంకట్రామనా రెడ్డి,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశ్నార్థకంగా మారిన పోలీసు పని తీరు
## సాక్ష్యాలతో సహా ఫిర్యాదు చేసినా కాని పట్టించుకోని వైనం
### అయోమయ స్తితిలో ఫిర్యాదుదారులు



రాయల్ జర్నలిజం ( మదనపల్లి ) జూన్ 26 : మదనపల్లి కొత్తపల్లి పంచాయతీ కోతయిండ్లు లోని రంగారెడ్డి కాలినిలో ప్రశాంత్ బాబు బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో విధులు నిర్వహిస్తున్నాడు. ఇతని భార్య వెలుగు పాటశాలలో ఓ టీచర్ గా పనిచేస్తుంది. గత కొన్ని సంవత్సరాల గా ఇంటి ముందర ఉంటున్న మునెమ్మ,భర్త నాగ నాయక్ నాటు సారా అమ్ముతున్నారు. ఎస్ ఈ బి పోలీసులుకు,తాలూకా పోలీసులకు, మదనపల్లి డిఎస్పి కి ఎన్ని సార్లు పిర్యాదు చేసినా పట్టించుకునే పరిస్థితి లేదని వారు వాపోతున్నారు. మేము ఇంక ఎవ్వరికీ ఫిర్యాదు చేయాలని, మేము ఏమైనా డబ్బులు ఇస్తే వారిమీద చర్యలు తీసుకొంటారా అని వాపోతున్నారు. వీడియోలు సైతం ఇచ్చినా కూడా పట్టించుకోలేదంటే యే విధంగా అర్థం చేసుకోవాలంటూ ప్రశ్నార్థకం గా మారిందన్నారు. బుధవారం తాలూకా పోలీసుస్టేషన్ బిడ్డలతో వెళితే పిర్యాదు తీసుకొనే వారు లేరని ఆమె వాపోయింది. కొంచం కూడా పోలీసులకు కనికరం లేదని, ప్రభుత్వాలు ఫ్రెండ్లి పోలిస్ అంటారు కానీ పిర్యాదు ఇవ్వాలని మహిళ వస్తే కూడా పిర్యాదు తీసుకోని పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు.



# బదిలీలపై సిఫారసుల కోసం నేతల వద్ద కసరత్తు..
## నేతల చుట్టూ పోలీసుల ప్రదక్షిణలు
## నేతల కనుసన్నల్లోనే బదిలీలు



అమరావతి రాయల్ జర్నలిజం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలలో బదిలీలు, ప్రారంభించిన నేపథ్యంలో పోలీసుశాఖలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగానే పక్షం రోజుల కిందట ఆంధ్రప్రదేశ్లో భారీగానే ఎస్ఐల బదిలీలు చేపట్టారు. అయితే ఇందులో రాజకీయ నేతల కనుసన్నల్లోనే బదిలీలు జరగనున్నట్లు సొంత శాఖలోనే చర్చ కొనసాగుతోంది. అయితే రాష్ట్రంలో పోలీసుశాఖలో బదిలీలకై వేచి చూస్తున్న పలువురు సీఐలు, ఎస్ఐలు తాము కోరుకున్న పోస్టిం గ్ల కోసం అధికార పార్టీ నేతలతో భారీగానే లాబీయింగ్ కొనసాగిస్తున్నారని చర్చ సొంత శాఖలో జోరుగా సాగుతోంది. కొన్ని జిల్లాలోని పలు పోలీసు స్టేషన్లకు, పోలీసు శాఖలో మంచి డిమాండే ఉంది. సదరు పోలీసు స్టేషన్, సీఐ పోస్టింగ్ కోసం కొందరు ఎస్ఐ, సీఐలు భారీగా ఖర్చు పెట్టేందుకు వెనుకాడడం లేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ శాఖలలో ఉద్యోగుల బదిలీలు, పదోన్న తులు చేపడుతున్న నేపథ్యంలో పోలీసుశాఖలోనూ ఎస్ఐలు, సీఐల బదిలీలు జరిగే అవకాశాలు ఉండడంతో పోలీసు స్టేషన్కు బదిలీ చేసుకునేందుకు పలువురు రూ.10 లక్షల వరకు అయిన ఖర్చు చేసేందుకు రాజకీయ నేతలతో పైరవీలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ప్రతిరోజు రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో పోలీస్ అధికారులు నిత్యం బిజీగా ఉంటున్నట్లు తెలుస్తోంది. నిత్యం పలు జిల్లాలోని ఎమ్మెల్యేలను కలుస్తూ పోస్టింగ్ కోసం తిరుగుతూ ఉన్నారు. ఏపీ పోలీస్ బాస్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

హింసాత్మక సంఘటనలకు సంబంధించి మాచెర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై మొత్తం 14 కేసులు నమోదయ్యాయి. ఇందులో మూడు హత్యాయత్నం కేసులున్నాయి. రెంటచింతల మండలం పాల్వాయి గేట్ గ్రామంలో ఈవీఎం ధ్వంసం ఘటన ప్రధానంగా ఉంది. కాగా ఈ కేసుల్లో నిందితుడిగా ఉన్న పిన్నెల్లి సోదరుడు వెంకట రామిరెడ్డి అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. అయితే పోలీసులు అతడిని ఎందుకు అరెస్ట్ చేయలేకపోయారని టీడీపీ ప్రశ్నిస్తోంది. పోలీసు శాఖలో కొంతమంది దిగువ స్థాయి అధికారులు ఇస్తున్న లీకులతోనే వెంకట రామిరెడ్డి తప్పించుకు తిరుగుతున్నారని కూటమి పక్షాలు చెబుతున్నాయి. ఈవీఎంలను ధ్వంసం సందర్భంగా టీడీపీ ఏజెంట్పై దాడి ఘటనలో పిన్నెల్లిపై హత్యాయత్నం కేసు నమోదయింది. కారంపూడిలో దాడి కేసులో సీఐ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పిన్నెల్లి బ్రదర్స్పై మరో హత్యాయత్నం కేసు నమోదయింది. ఇవి కాకుండా ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటనలో మరో కేసు నమోదయింది. మొత్తం నాలుగు కేసులు ఆయనపై ఉన్నాయి. హత్యాయత్నం కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఆయన పిటిషన్లు వేశారు. గతంలో ఎన్నికల కౌంటింగ్ ఉండటంతో ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే ఈ మధ్యంతర బెయిల్పై బాధితులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. అప్పట్లో హైకోర్ట్ మధ్యంతర బెయిల్పై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

# ప్రభుత్వ కార్యాలయాలకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చిత్ర పటాలు వితరణ



రాయల్ జర్నలిజం ( కురబలకోట ) జూన్ 26 : టీడీపీ సీనియర్ నాయకుడు జంగా రాఘవరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్ర పటాలను ప్రభుత్వ కార్యాలయాలకు వితరణ చేశారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, వెలుగు,కనసానివారిపల్లె గ్రామ సచివాలయ కార్యాలయాల్లో ఎంపీడీవో హరినారాయణ, డీటీ నవీన్, ఏపీఎం నీరజ,సెక్రటరీ చంద్రకళ కు అందజేశారు. అదేవిధంగా కనసానివారిపల్లె పంచాయతీ కార్యాలయానికి సైతం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురబలకోట మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించాలని కోరారు.అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా రాఘవరెడ్డితో పాటు సీనియర్ నాయకులు చిన్న రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తెట్టు రెడ్డిశేఖర్, వాసు, మల్లికార్జున, వెంకట్రమ ణారెడ్డి, బాబా పక్రుద్దీన్, నరసింహ రెడ్డి, రమణా రెడ్డి, మల్లికార్జున, సుధాకర్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, కె.సి.రామచంద్ర, బి.రామ్మూర్తి, శివారెడ్డి, శ్రీనివాసులు, కె.సి.నారాయణ, విజయేంద్ర వర్మ, బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఐదేండ్లు తిన్నదంతా వసూలు చేస్తాం

మొదటి పేజీ తరువాయి

సహకార వ్యవస్థను బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. సచివాలయంలో బుధవారం రోడ్లు భవనాలశాఖ మంత్రిగా జనార్దన్రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఛాంబర్లో ప్రత్యేక పూజలు అనంతరం ఆయనను అధికారులు,నాయకులు అభినందనలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 2014-19 వరకు టీడీపీ హయాంలో రాష్ట్రంలోని రోడ్లు, భవనాల అభివృద్ధికి రూ.14.900 కోట్లను (80 శాతం) ఖర్చు చేశామని వివరించారు. ఆ తరువాత వైసీపీ ప్రభుత్వం ఐదేండ్ల పాటు కేవలం 46 శాతం మాత్రమే కేటాయింపు నిధులను ఖర్చు చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లపై గుంతలు కనిపిస్తున్నాయని ఆరోపించారు. వైసీప ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.2,260 కోట్లను పెండింగ్లో పెట్టిందని విమర్శించారు.

# 28న టీడీపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు బాధ్యతలు

మొదటి పేజీ తరువాయి

మంగళగిరి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవాహం మధ్యాహ్నం 01:45గంటలకు పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సహా టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, పలువురు నాయకులు హాజరుకానున్నారు. గతంలో విశాఖపట్నం పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడిగా సమర్థవంతంగా పని చేయడంతో గుర్తించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు.. జూన్ 16న పల్లా శ్రీనివాసరావును నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు తాజాగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్పై పల్లా శ్రీనివాసరావు రాష్ట్రంలోనే అత్యధికంగా 95,235ఓట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే.

# గత ప్రభుత్వం లో ఆక్రమణలే.. అభివృద్ధి శూన్యం



- వైసిపి పార్టీ అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవు
- బాపట్ల వైసిపి కార్యాలయానికి అధికారులు నోటీసులు ఇచ్చారు.
- కోట్ల ప్రజాధనంతో అక్రమ భవనాలు నిర్మించారు.
- బాపట్ల శాసన సభ్యులు వేగేశన ఫైర్

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 26 : జిల్లా పార్టీ కార్యాలయం అనధికారిక నిర్మాణం పై మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బుధవారం బాపట్ల పట్టణం టీచర్స్ కాలనీ వద్ద ఉన్న జిల్లా వైసీపీ కార్యాలయాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. నిర్మాణ పనులు అన్ని పరిశీలించి వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి లేక అద్వాన స్థితిలో ఉంటే ప్రభుత్వ సొమ్ముతో పార్టీ



కార్యాలయాలను అనాధికారికంగా నిర్మించారని ఆరోపించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో వైసిపి కార్యాలయాల అనాధికారిక నిర్మాణాల విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను అడ్డంపెట్టుకుని జిల్లా పార్టీ కార్యాలయాలకు స్థలాలు కోసం ఎకరం,రెండు ఎకరాల స్థలాలు తీసుకున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి కార్యాలయాలకు ఎటువంటి అనుమతులు లేకుండా మొత్తం 18 కార్యాలయాలు నిర్మిస్తున్నారని, ప్రకాశం జిల్లా మినహా రాష్ట్రంలో ఎక్కడ



వీటి నిర్మాణాలకు అనుమతులు లేవన్నారు. కొన్ని జిల్లాలలో భవన నిర్మాణాల కోసం అనుమతులు చేశారే కానీ వాటికి అనుమతులు రాలేదన్నారు. ప్రజాస్వామ్యంలో చిన్న గృహం నిర్మించిన, నిర్మాణ పనులకు తప్పనిసరిగా అనుమతులు మంజూరు పొందాలని, అనుమతులు లేకుండా నిర్మిస్తే వాటిపై చర్యలు తీసుకునే అధికారం సంబంధిత శాఖ అధికారులకు ఉందన్నారు. వైసీపీ తమ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని అధికారం ఉందికదా అని అనుమతులు లేకుండా భవనాలను అడ్డదిడ్డంగా నిర్మించారని వివరించారు. ప్రభుత్వ ధనాన్ని కోట్ల రూపాయలు కొల్లగొట్టి ప్యాలెస్ లాంటి భవనాలు నిర్మించారని ఆరోపించారు. బాపట్ల ఆర్టీసీకి చెందిన భూమిలో వైసిపి కార్యాలయంకు భూమి పూజ చేసే సమయంలో ఆర్టిసి



అధికారులు అడ్డుకొని వైసీపీ శ్రేణులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సందర్భంలో భూమి వైసీపీ కార్యాలయంకు సంబంధించిందని, తమ పైనే ఫిర్యాదు చేస్తారా అని అప్పటి ఆర్టీసీ డిఎం ను బదిలీ చేసిన వైనం అందరికీ తెలిసిన విషయం అన్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టిన భావనలును కులగొట్టల,లేదా ఏదైనా ప్రభుత్వ కార్యాలయాలకు ఇవ్వాలనేది త్వరలో తెలుస్తుందని చెప్పారు. వైసిపి అక్రమ నిర్మాణాలపై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.ఇప్పటికె అక్రమ నిర్మాణ పనులు కు సంబంధించి మున్సిపల్ కార్యాలయం నుంచి నోటీసులు కూడా ఇచ్చారని,న్యాయ పరంగా ముందుకు వెళ్ళి ఎం చేయాలో ఆలోచన చేస్తామని పేర్కొన్నారు.వైసిపి అక్రమ నిర్మాణాలపై తెదేపా నేతలు మాట్లాడుతుంటే తెదేపా కేంద్ర పార్టీ కార్యాలయం కు అనుమతులు లేవని వైసిపి నేతలు మాట్లాడటం సిగ్గు చేటన్నారు.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంకు సిఆర్డిఏ అధికారుల నుండి అనుమతులు తీసుకొని నిర్మాణం చేపట్టారని,గతంలో వైసిపి నాయకులు తెదేపా కేంద్ర పార్టీ కార్యాలయం నిర్మాణాన్ని కులగొట్టలని సుప్రీం కోర్టుకు కూడా వెళ్లారాన్నారు.అన్ని అనుమతులు ఉండటంతో ఎం చేయాలో తెలియక వెనక్కి తగ్గారని చెప్పారు.

# మారనున్న కేరళ రాష్ట్రం పేరు..?



కేరళ: కేరళ పేరును కేరళంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఆ తీర్మానాన్ని ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.అన్ని పార్టీలు మద్దతు తెలపడంతో తీర్మానం శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. అయితే సీఎం పినరయి ప్రవేశపెట్టిన తీర్మానానికి విపక్షాలు కొన్ని సవరణలు ప్రతిపాదించాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కూడా కేరళ పేరును కేరళంగా మార్చాలని కోరుతూ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. రాజ్యాంగంలో ఈ విషయాన్ని మొదటి షెడ్యూల్, ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని కేంద్రాన్ని కోరింది. తొలి తీర్మానం పరిశీలన తర్వాత, కొన్ని మార్పులు చేయాలని కోరింది కేంద్ర ప్రభుత్వం. దీంతో మార్పులు చేసిన తర్వాత తాజాగా మరోసారి రాజ్యాంగంలోని ఎనిమిదో జాబితాలో పేరు మార్పు విషయాన్ని చేర్చాలనే తీర్మానాన్ని పంపింది కేరళ ప్రభుత్వం. కేరళ పేరును అన్ని భాషల్లోనూ కేరళంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని పినరయి సర్కార్ కోరింది. రాష్ట్రంపేరును పూర్వం నుంచే మలయాళం అని పిలిచేవారని, మలయాళం మాట్లాడే ప్రజల కోసం ఐక్య కేరళ రాష్ట్రం ఏర్పాటు చేయాలనే డిమాండ్ పూర్వ కాలం నుండే ఉందని కేరళ సీఎం పినరయి విజయన్ తెలిపారు. కేరళల సాంస్కృతిక నేపథ్యం, చరిత్రను దృష్టిలో ఉంచుకుని కేరళంగా పేరు మార్చాలనే డిమాండ్ అన్నివర్గాల ప్రజలనుంచి ఉందన్నారు. మరోవైపు దేశంలో ఏదైనా రాష్ట్రంపేరును మార్చాలంటే రాజ్యాంబద్దంగా కేంద్రం ఆమోదం పొందాల్సి ఉంటుంది. రాజ్యాంగంలోనే ఆ రాష్ట్రం పేరును మార్చాల్సి ఉంటుంది. రాష్ట్రం పేరు మార్చడం అనేది కేంద్ర ప్రభుత్వ పరిధికి సంబంధించిన అంశం. మరి ఈసారైనా కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కేరళ మార్పుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా లేదా అన్నది ఆసక్తిగా మారింది.

# గాంధీ భవన్‌ను ముట్టడించిన గురుకుల అభ్యర్థులు



హైదరాబాద్ : గురుకులాల్లో ఉద్యోగాల భర్తీ డిసెండింగ్ ఆర్డర్‌లో చేపట్టాలని గురుకుల అభ్యర్థులు బుధవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి నివాసంతో పాటు పెద్దమ్మ గుడి వద్ద భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అక్కడ్నుంచి నాంపల్లిలోని గాంధీ భవన్‌కు చేరుకున్నారు. డిసెండింగ్ ఆర్డర్‌లో ఉద్యోగాల భర్తీ చేపట్టి, తమకు న్యాయం చేయాలని గాంధీ భవన్ గేటు వద్ద నిరసనకు దిగారు. వి వాంట్ జస్టిస్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. గాంధీ భవన్‌ను ముట్టడించి నిరసన వ్యక్తం చేస్తున్న గురుకుల అభ్యర్థులను పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. గురుకుల అభ్యర్థుల నిరసనకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. రాజకీయాలే పరమావధిగా నడుస్తున్న సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరం అని హరీశ్‌రావు అన్నారు. మంత్రులు, అధికారులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, సీఎం ఇంటి ముందు మోకాళ్ళ మీద నిలబడి ఎన్నిసార్లు అభ్యర్థించినా అభ్యర్థుల మొర అలకించకపోవడం శోచనీయమని హరీశ్‌రావు పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యున్నత, నాణ్యమైన రెసిడెన్షియల్‌తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసింది అని మాజీ మంత్రి గుర్తు చేశారు.

# తమిళ ఎంపీ.. తెలుగులో ప్రమాణం..



